తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
31 జనవరి 2026
పేజీలు : 08

# దర్శనానికి తండోపతండాలుగా..

- రాత్రి పది దాటుతున్నా ఇంకా తగ్గని భక్తుల రద్దీ
- మేడారానికి తరలివస్తున్న భక్తజనం....
- తల్లుల నామస్మరణతో మారుమోగుతున్న ఆలయ ప్రాంగణం...
- ఎటు చూసినా భక్తులే... భక్తి పరవశ్యంతో నిండిన మేడారం...
- రాత్రివేళ కూడా అప్రమత్తంగా అధికార యంత్రాంగం....
- ప్రశాంతంగా కొనసాగుతున్న తల్లుల దర్శనాలు....
- ఇసుక పోసిన రాలనంత జనసంద్రం....





**ములుగు బ్యూరో, జనవరి30(జనం సాక్షి):** శుక్రవారం తల్లులు సమ్మక్క సారలమ్మ గద్దెల మీద వుండటం తో భక్తసంద్రం ఒకసారి గా పెరిగి పోయింది.మేడారం మొత్తం ఇసుకపొస్తే రాలనంత జనం తో మేడారం జాతర ఒక కళ కళ లాడింది. తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తుల సందడి నెలకొంది.రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఈ ఏడాది ప్రభుత్వం మరియు అధికారులు చేసిన అత్యుత్తమ ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### త్వరితగతిన దర్శనం...

గత ఏళ్లతో పోలిస్తే ఈసారి దర్శనం చాలా వేగంగా జరుగుతోందని భక్తులు తెలిపారు. గతంలో 5-6 గంటలు పట్టే దర్శనం, ఈసారి కేవలం 2 గంటల్లోనే పూర్తవుతోందని మంచిర్యాల నుండి వచ్చిన భాను చందర్ దేవరకొండ దంపతులు పేర్కొన్నారు.

### మెరుగైన మౌలిక వసతులు....

రోడ్ల విస్తరణ, రవాణా సౌకర్యాలు మరియు తాగునీటి ఏర్పాట్లు చాలా బాగున్నాయని భక్తులు కొనియాడారు. గోదావరిఖని నుండి వచ్చిన పుష్ప మాట్లాడుతూ, గతేడాది కంటే ఈ ఏడాది వసతులు ఎంతో బ్రహ్మాండంగా ఉన్నాయని తెలిపారు.

### పోలీస్ యంత్రాంగం సహకారం....

ట్రాఫిక్ నియంత్రణ మరియు భక్తుల క్యూ లైన్ల నిర్వహణలో పోలీస్ యంత్రాంగం అందిస్తున్న సహకారం అభినందనీయమని విజయవాడ నుండి వచ్చిన నిజాం మొహిద్దీన్ బృందం తెలిపింది.

### గ్రామీణ భక్తుల రాక....

కాగజ్‌నగర్,బురదగూడ వంటి మారుమూల గ్రామాల నుండి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.దాదాపు 50 మందితో కలిసి బస్సులో వచ్చిన భక్తులు, జాతరలో తమకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని సంతోషం వ్యక్తం చేశారు. సమ్మక్క-సారలమ్మ తల్లులపై ఉన్న అచంచల విశ్వాసంతో ప్రతి రెండేళ్లకు ఒకసారి వస్తున్నామని, ఈసారి దర్శన మిగతా 2లో..



# నేతలకు మొదలైన గుబులు

- అధికార పార్టీపైనే కాంగ్రెస్ రెబల్ అభ్యర్థుల నామినేషన్‌ల దాఖలు
- అభ్యర్థులకు బీ-ఫామ్
- అందజేయని మూడు ప్రధాన పార్టీల నేతలు
- పరకాల మున్సిపాలిటీ కైవసం మాది అంటే మాది అంటున్న మూడు ప్రధాన పార్టీలు




వార్త మెయిన్ 7లో

**హనుమకొండ ప్రతినిధి జనవరి 30 (జనం సాక్షి) :** మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల పర్వం నేటితో ముగిసింది హనుమకొండ జిల్లా లో ఒకే ఒక మున్సిపాలిటీ పరకాల ఉండడంతో అన్ని ప్రధాన పార్టీల నేతలు పరకాల వైపే మున్సిపాలిటీ కైవసం కోసం పరుగులు తీస్తున్నారు. నేతలు పరకాల లోనే గుడారాలు ఏర్పాటు చేసుకొని ప్రచారాలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీకి పరకాల మున్సిపాలిటీ ఎన్నికలు తలనొప్పిగా మారేలా ఉన్నాయి.

## ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు

# రాజకీయ పార్టీలు సహకరించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం..




**వరంగల్ ప్రతినిధి, జనవరి 30 (జనంసాక్షి):** పురపాలక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం 2వ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

వార్త మెయిన్ 7లో

## మేడారం భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం



వరంగల్ ఈస్ట్ (మేడారం )జనవరి 30 (జనం సాక్షి) మేడారం జాతరలో భాగంగా వరంగల్ కి చెందిన తోట రామచంద్రం,మరియు బజ్జూరి చంద్రమౌళి వారి యొక్క కుటుంబీకులు అందరూ కలిసి తమ వంతు బాధ్యతగా ప్రతి సంవత్సరం మేడారం జాతర జరిగే నాలుగు రోజుల పాటు ప్రతి రోజు సుమారు రెండు వేల మంది భక్తులకు ఉచితంగా అన్నదానం, మంచినీళ్లు పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం మేడారం జాతర కి వచ్చిన భక్తులు మరియు అక్కడి ప్రజల తొ పాటు తప్పిపోయినవారి వివరాలు తెలిపే సెంటర్ నిర్వాహకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వారిని ప్రశంసించారు.

## అధైర్య పడద్దు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంది

### మాజీ ఎంపిపి మాలహాల్ రావు



**మల్హర్, జనవరి30(జనంసాక్షి)**మండల కేంద్ర పరదిలోని కిషన్ రావు పల్లి గ్రామానికి చెందిన ఉప్క మల్ల రాజు ప్రమాదవశత్తు రోడ్డు ప్రమాదం లో మృతి చెందాడు.శుక్రవారం రోజున దశదిన కర్మ కు హాజరై మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు లు అర్పించి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపిపి మలహాల్ రావు, పెద్దతూండ్ల గ్రామ సర్పం చ్ బం డారి నర్సింగరావు,మాజీ పిఎసి స్ చైర్మన్ ఇప్ప మొండయ్య. అనంతరం మృతుని తల్లిద ండ్రులను ఓదారస్తూ అధైర్య పడద్దు కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుంది అని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమం లో పెద్దతూండ్ల వార్డు సభ్యులు తాటికొండ కేశవా చారి, బియ్యని శ్రీవాణి కుమార్, బియ్యని రాజమౌళి పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

### నివాళులర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాధారపు ప్రతాప్ రెడ్డి



**చెన్నారావుపేట, జనవరి 30 ( జనం సాక్షి):** మండల కేంద్రానికి చెందిన వ్యాపారస్తులు ముత్యం సాంబయ్య, కుమారస్వామిల తల్లి యాకమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. విషయాన్ని తెలుసుకున్న చెన్నారావుపేట కాంగ్రెస్ సీనియర్ నా యకులు రాదారపు ప్రతాప్ రెడ్డి మృతురాలి స్వగృహానికి చేరుకొని శుక్రవారం మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరా మర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ ఉప సర్పంచ్ దొంతి శ్రీను, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, కుండె కుమారస్వామి, గ్రామ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నర్సయ్య గౌడ్, జోరు వీరయ్య గౌడ్, మంకు కర్ణాకర్ రెడ్డి, గుగులోతు రవి, వార్డు సభ్యులు యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, రమేష్, రాజు, పాల్గొన్నారు.

## లక్కమారి కాపు సంఘం ఎన్నిక



**చెన్నారావుపేట, జనవరి 30 ( జనం సాక్షి):** లక్కమారి కాపు సంఘం ఖాదర్ పేట గ్రామ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ఎరుకల రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా కొనుకటి రాజు, ప్రధాన కార్యదర్శిగా కూస రవికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా గూడ కుమారస్వామి, కూస శ్రీను, రాజు, మధు, కరుణాకర్, పెంతల రాజు, పెండ్లి కొమురెల్లి, మెడిద అశోక్, ముస్కు రాము, లక్ష్మణ్ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.ఈ ఎన్నికల్లో కుల పెద్దమనిషి కూస కుమార స్వామి, మండల అధ్యక్షులు కూస వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్లి కుమార స్వామి, కుల పెద్దలు కూస రాజయ్య, పెండ్లి మల్లయ్య, గూడ రాజిరెడ్డి, అనుముల కుమార స్వామి, పెండ్లి రాజేందర్, గూడ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల గడ్డమీద గులాబీ జెండా ఎగరడం ఖాయం

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, జనవరి 30 (జనం సాక్షి):**పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకొని పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగర వేయడం ఖాయమని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం రోజున పరకాల పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల పాలనలో ఒక్క హామీ కూడా అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సహనాన్ని పరీక్షించిందని మునిసిపా లిటీలను దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తుందని విమర్శించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టేందుకు పరకాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు దుబాసి వెంకటస్వామి, బొచ్చు సతీష్, దండ్రే వెంకట్, ఒంటేరు బాబురావు, కోకిల సుధాకర్, అలాగే పదవ వార్డుకు చెందిన పిట్ట స్వప్న, దేవేందర్, ఆదరశాండీ శ్యామ్, కనుకుంట్ల రఘు, రాసమల్ల సతీష్, డి నరేష్, మామిడి హరీష్, ఏ శ్రవణ్ కుమార్, పిట్ట సునీల్, పి సందీప్, కే సతీష్, టి రమేష్, ఎం శ్రీనివాస్, కే శ్రీకాంత్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## సమాజంలో దళితులను చిన్న చూపు చూడవద్దు

### తహసిల్దార్ దిలావర్ మహమ్మద్ అబిద్ అలీ




**చెన్నారావుపేట, జనవరి 30( జనం సాక్షి ):** గ్రామాల్లోని దళితులను చిన్నచూపు చూడవద్దని తహసిల్దార్ దిలావర్ మహమ్మద్ అబిద్ అలీ అన్నారు. శుక్రవారం కోనాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గ్రామ సర్పంచ్ మైదం రాకేష్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో ఉన్న దళితులను మిగతా కులాలకు చెందిన వారు అంటరాని వారిగా చూడవద్దన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సమానమేనని ఒకవేళ చిన్న చూపు చూసినట్లయితే వెంటనే సమాచారం అందించాలన్నారు. చిన్న చూపు చూసిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అంటరానితనం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని సరోజ, సిహెచ్ఓ భద్రయ్య, హెచ్ డబ్ల్యు ఓ మల్లమ్మ, ఏపీఓ అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ, గిర్ధావర్ రషీద్, జూనియర్ సహాయకులు అంజాద్ ఖాన్, ఉప సర్పంచ్ మండల నర్సింహా రాములు, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, గ్రామపంచాయతీ సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి



**బెల్లంపల్లి, జనవరి 30, (జనంసాక్షి)**రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల వ్యవసాయ అధికారిణి పుప్పాల సృజన అన్నారు. శుక్రవారం ఆమె మండలంలో నందులపల్లి, మైలారం గ్రామాల్లో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహనా కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నేషనల్ మిషమ్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ స్కీం ద్వారా సాంప్రదాయ జ్ఞానం పెంచుకొని రసాయన రహిత పర్యావరణ వ్యవస్థ ఆధారిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందన్నారు. ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో రైతులు తమ వ్యవసాయ పొలాల్లో రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించడం ద్వారా నేల సారవంతంగా మారుతుందన్నారు. పెట్టుబడి ఖర్చులు తగ్గడమే కాకుండా దిగుబడిలో గణనియమైన మార్పును గమనించవచ్చున్నారు. రైతులు అందరు ఫార్మర్ రిజిస్ట్రీ ఏఈఓల వద్ద, మీసేవ వద్ద చేయించుకోవాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ లేని రైతులకు కేంద్ర ప్రభుత్వ అందించే రాయితీలు, సబ్సిడీ అందవని అన్నారు. రైతులు ఈవిషయాన్ని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షైనీ, రైతులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఈఓకు హంస వాహినిలో చిరు సన్మానం



**బాసర, జనవరి 30( జనం సాక్షి )** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఈవో ప్రసాద్ ఇటీవలే గణతంత్ర దినోత్సవం రోజున కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం బాసరలోని హంసవాయిని పాఠశాలలో యాజమాన్యం ఆయనకి చిరు సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఓంకార్ దేశాయ్ మాట్లాడుతూ బాసర ఈవోగా పనిచేస్తున్న మీకు ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడం మా గ్రామానికి మాకు ఎంతో సంతోషకరమైన విషయమని ఇకముందు కూడా మీ సేవలు బాసర ప్రజలకు ఉండాలని కోరారు. అలాగే పాఠశాలలో ఈ సందర్భంగా వచ్చిన ఈవో కి ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులు గ్రామ పంచాయతీకి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన విద్యార్థులకు గ్రామపంచాయతీ గ్రామాభివృద్ధి కోసం ఏ రకంగా పనిచేస్తుంది. అలాగే గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు ఉంటారని వారి యొక్క విధులను ఎలా నిర్వర్తిస్తారో క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్, రాజు, పావని, శ్రావణి, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

# పోలీసుల తీరుపై భక్తుల ఆగ్రహం



**మంగపేట, మేడారం జనవరి 30 (జనంసాక్షి)**మేడారంలో విఐపి గేట్ లో నుండి భక్తులు సమ్మక్క, సారలమ్మ తల్లులను దర్శించుకునే మార్గంలో పోలీస్ లు బారిగేట్ లను అడ్డుపెట్టి గేట్ లను లాక్ వేసి ఏకంగా 3 నుండి 4 గంటలు సమయం వరకు రోడ్డు పైనే భక్తులను ఆపి లోపలికి రాకుండా నిలిపివేశారు. అదే మార్గంలో సుమారు 2 గంటల పాటు ఉన్న వరంగల్ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ను సైతం లోపలికి వెళ్లకుండా పోలీస్ లు అడ్డగించారు. చేసేది ఏమి లేక కాసేపు పక్కకు నిల్చున్నారు. దీంతో ఆగ్రహించిన భక్తులు పోలీస్ లపై అలాగే ప్రభుత్వంపై తీవ్ర దూషణలు చేస్తూ సహనం కోల్పోయిన భక్తులు మీడియా సాక్షిగా గేట్ లను తోసుకుంటూ లోపలికి ప్రవేశించారు. అనంతరం లోపల మరో గేట్ సైతం ఉండడంతో అదే ఆగ్రహంతో ఆ గేట్ ను కూడా తోసుకుంటూ దర్శనానికి వెళ్ళిపోయారు. అక్కడే ఉన్న కొందరు భక్తులు మీడియా తో మాట్లాడుతూ సుమారు 4 గంటల నుండి గేట్ ముందే నిల్చున్నామని చిన్న చిన్న పిల్లలు ఉన్నారు. లోపలి పంపించమని ప్రాధేయపడిన కూడా పోలీసు లెక్క చేయకుండా దుర్భాషణ లకు దిగుతున్నారు అని వారు తమ ఆవేదనను వ్యక్తపరిచారు. అదే పోలీసులు తమ కుటుంబ సభ్యులను, బంధువులను అదే గేట్ ల నుండి పంపుతున్నారు అని మేడారం జాతర లో ఎక్కడ చూసినా పోలీసుల తీరు ఓవరాయాక్షన్ తారా స్థాయికి చేరింది అని భక్తులు తీవ్రంగా మండిపడుతున్నారు.

# డ్రగ్స్ పై ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం

### డ్రగ్స్ తో జీవితం మసి.. మానేస్తే జీవితం ఖుషి'...అనే నినాదంతో




**మంగపేట, మేడారం జనవరి 30 (జనంసాక్షి)**సమాజంలో నిషేధిత మత్తు పదార్థాలకు యువత చెడు మార్గాలకు అలవాటు పడి ఎందరో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఓ ప్రభుత్వ ఉద్యోగి తనకు ఉన్న సమాజ బాధ్యతతో ముందుకు వచ్చారు. ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతర. తెలంగాణ కుంభమేళగా సుప్రసిద్ధి చెందిన సమ్మక్క, సారలమ్మ తల్లుల మేడారం జాతరలో సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ మేడారంలో జన సమీకరణం ఎక్కువగా ఉన్న ప్రాంతల్లో డ్రగ్స్, గంజాయి వినియోగానికి వ్యతిరేకంగా వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తూ భక్తుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. మెడలో గవ్వల దండలు, తలపై ప్రత్యేక టోపీ ధరించి, చేతిలో మైక్తో "డ్రగ్స్ తో జీవితం మసి.... మానేస్తే జీవితం ఖుషి" అంటూ ఆయన వినూత్నంగా ప్రచారం చేస్తూ తాన నినాదాలతో యువతలో ఆలోచన రేకెత్తిసున్నాయి. మత్తు పదార్థాల పై వినూత్నంగా పాటలు పాడుతూ వాటి దుష్ప్రభావాలను తెలిపే విధానం అందరి దృష్టి ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం సాధించడమే తన లక్ష్యమని అందుకే మేడారం జాతరలో అధిక సంఖ్యలో గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో యువత హాజరవుతుండటంతో, ఇక్కడ అవగాహన కల్పిస్తే విస్తృత ప్రభావం ఉంటుందని భావించి ఈ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం చేస్తున్న ఈ ప్రయత్నానికి భక్తులు, స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రజాస్వామ్య వాదులను గెలిపించండి




### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న

**తొర్రూరు , జనవరి 30(జనం సాక్షి):** తొర్రూరు డివిజన్ కేంద్రంలో న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికలను నిర్వహిస్తా ఉన్నది .ఎన్నికల్లో మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రజాస్వామ్యవాదులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం గత ప్రభుత్వంలో మున్సిపాలిటీ పరిధిలో సమస్యలను తుంగలో తొక్కి వారి లాభాల కోసం సంపాదన కోసం పనిచేశారు .తప్ప ప్రజలకు ప్రజల అవసరాలకు ఎలాంటి ఉపయోగం లేదని వారు మండి పడ్డారు .గత ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేదు. మున్సిపాలిటీ పరిధిలో ఇచ్చినటువంటి హామీల లో భాగంగా సబ్ రిజిస్టర్ భవనాన్ని ఇంతవరకు నిర్మించలేదు, అంతేకాకుండా విద్యార్థులకు మేధావులకు యువకులకు ఉపయోగపడే గ్రంథాలయ భవనం మరియు నిధులను కేటాయించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పనులలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉంది అని అన్నారు .ప్రభుత్వ ఆసుపత్రిలో 100 పడకల గదుల నిర్మాణంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అంతే కాకుండా ఎస్ టి ఓ మరియు ఫైర్ స్టేషన్, డ్రైనేజీ వ్యవస్థ రోడ్డు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్డు విస్తరణ మరియు పబ్లిక్ టాయిలెట్లు ఇలాంటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు అమలు చేయలేదని వారు అన్నారు. ప్రస్తుతం ఈ ఎన్నికలలోనైనా గతంలో ఇచ్చినటువంటి హామీలను ఇప్పుడు ఇచ్చినటువంటి హామీలను ఎవరైతే నిజాయితీగా సమస్యలను పరిష్కరిస్తారో వారినే ప్రజాస్వామిక వాదులను ప్రజలు ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చిర్ర యాకయ్య,తండ సురేష్ , వెంకట్ స్వామి, శ్రీను,తదితరులు పాల్గొన్నారు..

# సామాన్య ప్రజల జేబులకు చిల్లులు

## మేడారంలో కొండెక్కిన ధరలు

### ఏది కొనాలన్నా భగ్గుమంటున్న రేట్లు



**మంగపేట, మేడారం జనవరి 30 (జనంసాక్షి)**మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాయాలాతెలుగు ప్రజలే కాకుండా వివిధ రాష్ట్రాల్లోనీ సుదూర ప్రాం తాల నుండి ప్రజలు తరలివస్తారు. ఈ మేడారం జాతరకు 3 నెలల నుండి నిత్యం భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఇదే అదునుగా వ్యాపారస్తులు ఇష్టానుసారంగా ధరలను పెంచడంతో సామాన్య ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయి. నియంత్రించే అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించకపోవడంతో వ్యాపారస్తుల దోపిడీకి హద్దు పద్దు లేకుండా పోయింది. నియంత్రించే సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేయడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. వ్యాపారస్తులు కిరాణం షాపులు, బహిరంగ ప్రదేశాల్లో ఒక్కొక్క వాటర్ బాటిల్ , కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, ఇతరత్రా నిత్యవసర సరుకులపై సుమారు రూ.20 నుండి రూ.100 ల వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు భక్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో కిరాణం షాపులు, కొబ్బరికాయలు, ఇతరత్రా నిత్యవసర వస్తువులను విక్రయిస్తున్నటువంటి వ్యాపారులపై తనిఖీలు చేపట్టి భక్తులకు ధరలను అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని భక్తులు కోరారు.

## చెన్నారావుపేట కాలనీ పెద్ద బర్ల దేవదాస్‌కు పరామర్శ

### బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నారావుపేట, జనవరి 30 ( జనం సాక్షి):** చెన్నా రావుపేట నంబర్ వన్ కా లనీ పెద్ద బర్ల దేవదాస్ ను చెన్నారావుపేట బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి శుక్రవారం పరామర్శించారు. బర్ల దేవదాస్ గత కొద్దిరో జులుగా అనారోగ్యంతో బాధ పడుతూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. స్థానిక నాయకుల ద్వారా విషయాన్ని తెలుసుకొని ఆయనను పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట చెన్నారావుపేట సొసైటీ మాజీ డైరెక్టర్ జెంగిలి రాజు, బర్ల అరుణ, గ్రామ బిఆర్ఎస్ నాయకులు నర్మెట సాంబయ్య, సాదు నర్సింగరావు, జంగిలి ఏషోబు, పందిర్ల రాజేందర్, మందుల సాగర్, బారెపాక నవీన్, జంగిలి రాజేష్, ఆకులపెల్లి సుదర్శన్, చాతల్ల సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

## మామిడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

### జిల్లా ఉద్యనవన అధికారి అనిత



**బెల్లంపల్లి, జనవరి 30, (జనంసాక్షి)**రైతులు మామిడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యనవన అధికారి అనిత అన్నారు. శుక్రవారం ఆమె బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలోని జెండా వెంకటాపూర్, చిత్తపూర్, మెట్ పల్లి గ్రామాలను సందర్శించి మామిడి తోటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి తోటలకు తేలిక పాటి నీటి తడులు ఇవ్వడం ద్వారా పిందెలు తొందరగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. మామిడిలో పూత సమయంలో తేనె మంచు పురుగు ఆశిస్తుందని, దీని నివారణకు 500 లీటర్ల నీటికి ఇమిడాక్లోప్రిడ్ 200ఎంఎల్, 500 లీటర్ల నీటికి 13-0-45 3కేజీలు, 500 లీటర్ల నీటికి 100 ఎఎల్ ప్లానోఫిక్స్ కలిపి పిచికారీ చేయాలన్నారు. ఇలా చేయడం వల్ల తేనె మంచు పురుగు నుంచి మామిడిని రక్షించవచ్చని అన్నారు. ఆమె వెంట మండల ఉద్యానవన అధికారి అరుణ్ కుమార్, ఉద్యానవన విస్తరణ అధికారి కుమార్, రైతులు ఉన్నారు.

# నిర్మల్ నుకుష్టు రైహిత జిల్లాగా మార్చాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా, రాజేందర్



**నిర్మల్ బ్యూరో జనవరి30,(జనంసాక్షి)** తెలంగాణ ప్రభుత్వ గురుకుల మహిళల డిగ్రీ కళాశాలలో శుక్రవారం స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా, రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాల గురించి వ్యాధి వ్యాప్తి గురించి వ్యాధికి అందుబాటులో ఉన్న చికిత్సల గురించి విస్తృతంగా అన్ని గ్రామాలలో పట్టణాలలో పాఠశాలల్లో అవగాహన కల్పించాలని కోరారు వ్యాధిని మొదటి దశలోనే గుర్తించినట్లయితే వ్యాధి వ్యాప్తిని అడ్డుకోవచ్చునని అదేవిధంగా వ్యాధి వల్ల వ్యాధి తీవ్రత వల్ల జరిగే అంగవైకల్యాన్ని అరికట్టవచ్చునని ఈ సందర్భంగా తెలియజేశారు. లేప్రోసి అనేది వంశ పారంపర్యం వలన ,చేసిన పాపాల వలన సంక్రమించదని ఇది మైకో బ్యాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా వల్ల వ్యాపిస్తుందని తెలియజేశారు. కుష్టు వ్యాధికి గురైన వారి పట్ల వివక్షత చూప రాధని వారు సరైన చికిత్స తీసుకునేలా వారిని ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు కొనసాగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో కార్యక్రమ నిర్వాహణాధికారి డాక్టర్ ప్రత్యూష, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ , కవిత వైస్ ప్రిన్సిపల్ వీణ ,డిప్యూటీ జిల్లా విస్తరణ మరియు మీడియా అధికారి బారె రవీందర్ డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్ గంగన్న, రాజేశ్వర్, ఫిజియోథెరపిస్ట్ కిషన్ రావు కళాశాల విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలన తీరును ప్రజల గమనిస్తారు

## మరిపెడ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జండా ఎగరవేయడం ఖాయం ఎమ్మెల్సీ ఏనుగు. రాకేష్ రెడ్డి



**మరిపెడ, జనవరి 30 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాలనను ప్రజలు గమనిస్తారని ఇంత ముందు పాలన ఇప్పుడు జరుగు తున్న పాలనలో అభివృద్ధి పనులను ప్రజలు గమనించి తప్పకుండా ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని మరిపెడ మున్సిపాలిటీలో 15 వార్డులకు 15 వార్డులు గెలిచి బిఆర్ఎస్ జండా ఎగరవేయడంఖాయమని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి , మరిపెడ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ అబ్జర్వర్ ఏనుగు. రాకేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి. నవీన్ రావు జరిగిన విలేకరుల సమావేశంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ తో కలిసితో కలిసి వారు మాట్లాడారు. గత వారం రోజులుగా మరిపెడ మున్సిపాలిటీలో 15 వార్డుల్లో విస్తృతంగా పర్యటించాను అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ప్రజలు కోపద్రుక్తులు అయినారన్నారు. గత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలు కావడం ఖాయం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటైనా అమలు చేశారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అచ్యుతరావు, మహేందర్ రెడ్డి, ఉప్పల నాగేశ్వరరావు, ముఖేష్, కృష్ణ, లతీఫ్, మక్బుత్, వెంకన్న, పేపర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరు నాగారం బస్టాండ్ పరిధిలో గుడుంబా పట్టివేత

## ఎస్సై. రాజ్ కుమార్



**ఏటూరు నాగారం జనవరి 30(జనం సాక్షి).** ఏటూర్ నాగారం పోలీస్ స్టేషన్ పరిది లోని బస్ స్టాండ్ లో 20 లీ. గుడుంబా పట్టికున్న పోలీసులు ఒక వ్యక్తి ఏటూర్ నాగారంకు గుడుంబా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీస్ స్టేషన్ పరిది లోని బస్ స్టాండ్ వద్ద ఎస్ఐ రాజ్ కుమార్ , పోలీసులు డి నాగలక్ష్మి, సుధాకర్ మరియు కే మహేందర్ లతో వాహనాల తనిఖీ చేస్తుండగా ఒక మహిళా వద్ద 20 లీ. గుడుంబాను ఏటూర్ నాగారం గ్రామం తరలిస్తుండగా గుర్తించి స్వాధీనం చేసుకొని నిందితురాలి పేరు తెలుసుకోనగా బానోత్ మౌనిక భర్త చందు , వ.31 సం.లు , వృతి :కూలీ , గ్రామం రాంనగర్ , దుంపెల్లిగుడెం అని తెలిసినది తర్వాత ఆమె పై కేసు నమోదుచయడం జరిగింది.

# జంతర్ మంతర్ వద్ద నిరసనకు ఉపాధ్యాయ సంఘాల పిలుపు



**కౌటాల జనవరి 30 జనం సాక్షి** ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చలో ఢిల్లీ పోస్టర్ ను శుక్రవారం కౌటాల మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష ల నుండి మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల మూసివేత, విలీనం నిలిపివేసి, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, కాంట్రాక్టు, తాత్కాలిక ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఏ ఐ (జే ఎ సీ టి ఒ) పిలుపు మేరకు ఫిబ్రవరి 5 న నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు అందరూ 5వ తేదీన ఉదయం 10 గంటలకు జంతర్ మంతర్ వద్దకు చేరుకోవాలని కోరారు. జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, వివిధ జాతీయ సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు.చలో ఢిల్లీ గోడ పత్రికను కౌటాల మండల ఎం ఈ ఒ హనుమంతు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి,నరసింహాచారి, ఇందు రావు,రావుల వినోద్,గుణాకర్ చౌదరి, సంపత్, కొడు, రాజు, శమంతక మణి, సబీనా షహబాజ్, తిరుమల, సీమ రాణి దత్త, సుష్మ, అర్చన, మాధురి పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**మరిపెడ, జనవరి 30 (జనం సాక్షి):** కుష్టి వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు. రవి అన్నారు. శుక్రవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జాతీయ కుష్టు అవగాహన కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో జాతీయ కుష్టు అవగాహన పక్షోత్సవాల కార్యక్రమం ప్రారంభించడంజరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! 30 జనవరి 2026 రోజున మహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా కుష్టి వ్యాధి నిర్మూలన దినోత్సవం ప్రతి పిహెచ్సిలో మరియు ప్రతిగ్రామపంచాయతీలో వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన నిర్వహిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరితో ప్రతిజ్ఞ చేయిస్తూ కుష్టు వ్యాధి పై సంపూర్ణ అవగాహన కలిగేవిధంగాకార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు."స్పర్శ" ( స్ప్రాష్) అనేదిభారతదేశంలో కుష్టు వ్యాధి( లేప్రోసి) పట్లఅవగాహనకల్పించడానికి , సామాజిక వివక్షనుతొలగించడానికి ప్రభుత్వం చేపట్టిన ఒక ముఖ్యమైన ప్రచారం. స్పర్శ్ లెప్రసీ అవేర్నెస్ క్యాంపెయిన్ ( ఎస్ ఎల్ ఏ సి ) భారత ప్రభుత్వం ఈ ప్రచారాన్ని జనవరి 30, 2017న (మహాత్మా గాంధీ వర్ధంతి – అంటి లెప్రసీడే) ప్రారంభించిందన్నారు. కుష్టు వ్యాధి సమాజంలో ఉన్న అపోహలనుతొలగించడం, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షను తగ్గించడం, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం సులభం అన్నారు. ఈ కార్యక్రమాలు గ్రామ సభలు నిర్వహించడం, పాఠశాల విద్యార్థుల ద్వారా అవగాహన కల్పించడం, ఇంటింటికీ తిరిగి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడం వంటివి చేస్తామన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలు ముఖ్యంగాచర్మంపై స్పర్శ లేని (నొప్పి, వేడి తెలియని) తేలికపాటి రంగుమచ్చలుఏర్పడటం కుష్టు వ్యాధి ప్రాథమిక లక్షణం.ఇది మైకోబాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది.చికిత్స ప్రభుత్వ ఆసుపత్రులలో మల్టీ-డ్రగ్ థెరపీ ( యం డి టి) ద్వారా కుష్టు వ్యాధికి ఉచితంగా చికిత్సఅందిస్తారు. సకాలంలో వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతు ందన్నారు.వైకల్యాన్నినివారించవచ్చన్నారు .ఇది స్పర్శ ద్వారా (తాకడంవల్ల)వ్యాపించదు. చికిత్స తీసుకోని వ్యక్తి దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు వచ్చే తుంపర్లద్వారామాత్రమేచాలాకాలంసన్నిహితంగా ఉంటే వ్యాపించే అవకాశం ఉంటుంది. మరింత సమాచారం కోసంమీరుసమీపంలోని ప్రభుత్వఆరోగ్యకేంద్రాన్ని (పి హెచ్ సి)సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజిత, పబ్లిక్ హెల్త్ నర్స్ మంగమ్మ,సూపెర్వైసోర్స్ ఆచార్యులు, లక్ష్మీకుమారి, ల్యాబ్ టెక్నిషన్ అనిత,స్టాఫ్ నర్స్ పద్మ,రత్న, మమత,హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ప్రవీణ్ తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా బంజారా సేవా సంఘ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**హనుమకొండ ప్రతినిధి జనవరి 30 (జనం సాక్షి) :** హనుమకొండ నగరంలోనిగిరిజన విద్యుత్ భవన్, విద్యుత్ సౌదా మిట్ కాంపౌండ్ లోఆల్ ఇండియా బంజారా సేవా సంఘం 74వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్ రాథోడ్ అధ్యక్షతన ఘనంగా జరుపుకోవడం జరిగింది.సంఘం ఆవిర్భావం 1953 నుంచి ఇప్పటివరకు బంజారా సమాజ అభ్యున్నతికి చేసిన పోరాటాలు, సేవలను ఈ సందర్భంగా వక్తలు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మరియు ప్రముఖ నాయకులుఅమర్ సింగ్ తిలావత్ మాజీ మంత్రి, శ్రీ కే.జగన్నాధ రావు ఐపీఎస్ (రిటైర్డ్) ? నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, రవీంద్ర నాయక్ఐపీఎస్ (రిటైర్డ్) సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ధనుంజయ నాయక్ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ సుమన్ రాథోడ్, లక్ష్మణ్ నాయక్ సర్పంచ్ డ మాజీ జడ్ పి టి సి, కిషన్ నాయక్ ఉపాధ్యక్షులు , శివాజీ నాయక్ ఉపాధ్యక్షులు, నారాయణ నాయక్ ప్రధాన కార్యదర్శి, బస్కినాయక్ భానోత్ ప్రధాన కార్యదర్శి,సీతారాం నాయక్ కోశాధికారి, విష్ణునాయక్ కార్యదర్శి, రవీంద్ర నాయక్ ఉశ్మానియ యూనివర్సిటీ, అశోక్ రాథోడ్ , కునాల్ రాథోడ్ , హరి సింగ్ యాదవ్ అధ్యక్షులు బాపునగర్, భీముడు నాయక్ తేజావత్ ప్రధాన కార్యదర్శి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్, మాలు నాయక్ , లక్పతి , అజయ్ చౌహాన్ బాపునగర్ మరియు రాష్ట్ర నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.
జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని కుమారి సావిత్రి రాథోడ్ పాటలతో అలరించారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

### నెక్కొండ మండల మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్

**నెక్కొండ, జనవరి 30 (జనం సాక్షి):** నెక్కొండ మండలం కేంద్రంలోని ముదిగొండ గ్రామపంచాయతీ పరిధి ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సర్పంచ్ పొన్నం రంగారెడ్డి, అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా నెక్కొండ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, హాజరై మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగ పరచుకోవాలని, ప్రశ్నించి రాజ్యాంగ ఫలాలను పొందాలని, అంబేద్కర్ ఆలోచన విధానం, ఆశయాలను కొనసాగించాలని, రాజ్యాంగంలో పొందుపరిచిన పౌర హక్కులు, విధులు, బాధ్యతలను ప్రజలు మరువరాదని, ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం పొంది సమాజాభివృద్ధికి దోహదపదాలని,గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచుకోవాలని, అంటరానితనం, కుల వివక్షత నిర్మూలన కొరకు నిరంతరం పాటుపడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా నిలువాలన్నారు, చేయడం జరిగినది. కులవివృక్షత వ్యతిరేకం, అంటరానితనం నిర్మూలనలో భాగంగా సమానత్వం కొరకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఘనంగా సన్మానించడం జరిగినది,ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మహమ్మద్ షఫిక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కె హేమలత, హెచ్ డబ్ల్యు ఓ ఎన్ రాజేంద్రప్రసాద్, వరంగల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అండ్ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మానీకాల యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈజినల్ వెంకన్న, టీఎం జాక్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కంచర్ల యాకన్న, సీసీ మోహన్, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ కే రాజేష్,ఆశ వర్కర్ ఆర్ శ్రీలక్ష్మి, అంగన్వాడి టీచర్ పి విజయ లలిత, సిసి రవీందర్,వివో ఏ దేవేందర్ వార్డ్ నెంబర్ జన్ను అశోక్,,గ్రామ పంచాయతీ సిబ్బంది కొర్లపాటి బాబు, ఓరుగంటి ప్రమీల, ఓరుగంటి యాకూబ్, ఎండి బషీర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరైనారు.

# అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ఖర్చులు వెల్లడించాలి

### మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు జి.వీరా రెడ్డి



**నిర్మల్ బ్యూరో, జనవరి30, (జనంసాక్షి**)మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులంతా తమ ఎన్నికల ఖర్చుల వివరాలను తప్పనిసరిగా నిర్ణీత గడువు లోగా సమర్పించాలని జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. వీరా రెడ్డి తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభ్యర్థులకు ఎన్నికల వ్యయాలపై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అన్ని రకాల ఫారాలు, రిజిస్టర్లను సక్రమంగా పూరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు షుజావుద్దీన్, డీఈవో భోజన్న, డీసీఓ నర్సయ్య, అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పేరు మార్చటం విడ్డూరం

### కేంద్ర ప్రభుత్వం తీరుకు నిరసన తెలియజేసిన బాసర సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్



**బాసర, జనవరి 30 (జనం సాక్షి)** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం విడ్డూరమని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి లేక అల్లాడుతున్న సమయంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హయాంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి అంకురార్పణ చేయడం జరిగిందని, కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దానికి బదులుగా విబిజి రాంజీ పేరును పెట్టడం ఎంతవరకు సబబు అని అన్నారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు కేటాయిస్తే కేంద్ర ప్రభుత్వం 60% నిధులు కేటాయిస్తుంది. ఇలాంటి గొప్ప మహత్తర పథకాన్ని నీరు గార్చే విధంగా చేయడం తగదని వెంటనే మీ నిర్ణయాన్ని రద్దుచేసి యధావిధిగా పేదవారికి పని కల్పించే ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగించాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సయ్యద్ అలీతో పాటు మాజీ సర్పంచ్ దయాల లక్ష్మణరావు, వార్డు మెంబర్లు జాదవ్ కృష్ణ, పరమేష్, పాషా, గంగాధర్, ఫసియుద్దీన్, బాసర మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చల్లంగా చూడమ్మా సమ్మక్క-సారలమ్మ

### దేవతలకు మొక్కులు తీర్చుకున్న భక్తులు



**ముధోల్,జనవరి 30(జనం సాక్షి)** ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తాండలో ప్రసిద్ధి గాంచిన సమ్మక్క- సారలమ్మల జాతర మూడవరోజు భక్తి శ్రద్ధలతో చల్లంగా చూడమ్మా సమ్మక్క సారలమ్మ అంటూ దేవతలకు మొక్కులు తీర్చుకుంటూన్నారు.వైభవంగా కొనసాగుతున్న ఈ జాతరకు మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి సమ్మక్క- సారలమ్మ దర్శించుకుంటున్నారు. మూడవరోజు అమ్మవార్లు వనం నుండి గద్దెల పైకి రావడంజరిగింది.భక్తులు నిలువెత్తు (బంగారం)బెల్లం తూకంలో చేసి కోరిన మొక్కులను తీర్చుకుంటున్నారు. అదేవిధంగా ఓడి బియ్యం, మేకలు, కోళ్లతో బలిచేస్తున్నారు.ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా దేవా దాయ స్థా పకులు రేణుకమ్మ బోనాలను సమర్పించి దేవాలయ ధర్మకర్త జాదవ్ సతీష్ కుమార్ అమ్మవార్లకు పూజలు నిర్వ హించారు. ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందిచే బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

# ముగిసిన మండల స్థాయి సీఎం కప్ పోటీలు



**ముధోల్,జనవరి 30(జనం సాక్షి)**నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ మండల స్థాయి సీఎం కప్ పోటీలు శుక్రవారంతో ప్రశాంతంగా ముగిసాయి. ఇటీవలే జరిగిన ఐదు క్లస్టర్ల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనను కనబరిచారు. మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోటీలకు ముఖ్య అతిథులుగా సర్పంచ్ షబానా ఎజాజోద్దీన్, ఎంపీడీవో లవ కుమార్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకోని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సీఎం కప్ పోటీల్లో విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కల్గిన ప్లేయర్లను వెలుగులోకి తీసుకొచ్చే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న టోర్నీలు సందడిగా సాగుతున్నాయన్నారు.ఐదు క్రీడాంశాల్లో (అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్) పోటీలు జరిగాయి. దీంతో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపిడి రమణారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ తెలంగ్ రావు, ఆర్ఐ సత్య నారాయణ పటేల్,ఎం పీవో చంద్రశేఖర్, ఉప సర్పంచ్ కోరి లావణ్య-సాయినాథ్, ప్రధానోపాధ్యాయులు అమీర్ కుసురు, పిఈటి మచ్చగిరి శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సేవలో ముందుంట

### మూడు బాలు చౌహాన్



**మహబూబాబాద్,జనవరి 30(జనం సాక్షి):**మహబూబాబాద్ మునిసిపాలిటీ పరిధి 20వ వార్డులో నామినేషన్ దాఖలుకు ముందు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మూడ్ బాలు చౌహన్ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన దివంగత మిత్రుడు చుక్కల ఉదయ్ చందర్ నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా బాలు చౌహన్ మాట్లాడుతూ ఉదయ్ చందర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగుతానని అన్నారు. తదనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి నామినేషన్ ప్రక్రియకు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రవీంద్ర పాఠశాల విద్యార్థులు వ్యవసాయ క్షేత్ర పర్యటన



**ముధోల్, జనవరి30 (జనం సాక్షి)**నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలోని రవీంద్ర పాఠశాల విద్యార్థులకు శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ పరిశోధన క్షేత్రం లో విద్యార్థులకు పంటలపై అవగాహన కల్పిస్తూ, విత్తనాలను ఎలా నిలువ ఉంచాలో వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రవీంద్ర పాఠశాలలకు చెందిన సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు ఆకుల దినేష్ విద్యార్థులకు వ్యవసాయ ఉత్పత్తులపై, పంటలపై, విత్తనాల నిలువపై, విద్యార్థులకు వ్యవసాయ పరిశోధన స్థానంలో క్షేత్ర పర్యటన కావించి విద్యార్థులలో అనుమానాలను నివృత్తి చేశారు. ఇలా ఉండగా పంటలను పీడిస్తున్న క్రిమి కీటకాలను ఎలా నివారించాలో ఏ సమయంలో ఏ పంటలపై క్రిమిసంహారక మందులను ఎలా వాడాలో వారికి అర్థమయ్యే రీతిలో క్షేత్రస్థాయిలో విద్యార్థులకు వివిధ పంటలపై బోధించి పంటలకు సోకుతున్న వ్యాధులను ఎలా అనువారించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# జనం సాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ




**ముధోల్ ,జనవరి 30 (జనంసాక్షి )** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ఆవరణలో సీఐ రవీందర్ నాయక్ చేతుల మీదుగా జనం సాక్షి క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ సమాజంలో అటు ప్రభుత్వానికి ఎటు ప్రజలకు వారధిగా వివరిస్తూ ముందుకు వెళుతున్నటువంటి పత్రిక బృందానికి విలేకరులందరికీ అభినందన తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఈ పత్రిక కీలకంగా వ్యవహరిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఆకుల మురళి గౌడ్, చాతరాజు దుర్గాప్రసాద్, జారి కొట్టే సుభాష్ తదితరులున్నారు.

# ఉద్యోగం వదిలి ప్రజా పోరులోకి.. బాలాజీ నాయక్ కీలక నిర్ణయం?

- మాస్టారు 'పొలిటికల్' రూట్!?
- ప్రజా సేవ కోసం ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా..?
- చక్రుతండా నుంచి జిల్లా రాజకీయాల వైపు బానోతు బాలాజీ నాయక్ అడుగులు.?
- మహబూబాబాద్ రాజకీయంలో కీలక మార్పులకు నాంది..?

**గూడూరు, జనవరి30 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా రాజకీయ యవనికపై ఒక విద్యావంతుడు, నిబద్ధత కలిగిన నాయకుడి ప్రవేశంతో సరికొత్త రాజకీయ సమీకరణాలు మొదలవు తున్నాయా? అనే ప్రశ్నకు అవుననే అంటున్నాయి. జిల్లా రాజకీయ వర్గాలు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూనే సమాజ హితం కోసం నిరంతరం కృషి చేస్తున్న బానోతు బాలాజీ నాయక్,ప్రజా సేవే లక్ష్యంగా తన ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిస్థాయిలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్ట నున్నట్లు సమాచారం. ఈ నిర్ణయం ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

సర్వీస్ ఉన్నా.. స్వచ్ఛంద విరమణ దిశగా..!

ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న బాలాజీ నాయక్‌కు ఇంకా సుమారు ఐదున్నరేళ్ల సర్వీస్ మిగిలి ఉంది. సాధారణంగా ఉద్యోగ భద్రతకు ప్రాధాన్యం ఇచ్చే ఈ రోజుల్లో, పరిమిత పరిధిలోని సేవలకంటే ప్రజా క్షేత్రంలో విస్తృత స్థాయిలో సేవ చేయాలనే ఆలోచనతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో త్వరలోనే విద్యాశాఖకు అధికారికంగా రాజీనామా లేఖ సమర్పించనున్నట్లు సమాచారం.



గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా 'నంగారాభేరి' అధ్యక్షుడిగా పనిచేసిన బాలాజీ నాయక్, గిరిజన సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందారు. హక్కుల కోసం సాగిన ఆనాటి పోరాటాలు,ప్రజల మధ్య నుంచి వచ్చిన అనుభవమే ఆయనను రాజకీయ రంగ ప్రవేశం వైపు నడిపిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

బాలాజీ నాయక్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం వల్ల గూడూరు మండలం చక్రుతండా గ్రామంతో పాటు మండల,జిల్లా స్థాయిలో రాజకీయంగా గణనీయమైన మార్పులు చోటుచేసుకునే అవకాశముందని చర్చ జరుగుతోంది. ముఖ్యంగా యువత,గిరిజన వర్గాల్లో ఆయనకు ఉన్న ఆదరణ ప్రభావం చూపనుందని అంచనా. విద్యావంతుడు,సామాజిక స్పృహ కలిగిన నాయకుడిగా బాలాజీ నాయక్ బీఆర్ఎస్ పార్టీకి అదనపు బలంగా మారతారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే పార్టీ బలోపేతం కోసం తెరవెనుక పనిచేస్తున్న ఆయన,ఇప్పుడు నేరుగా రంగంలోకి దిగితే కార్యకర్తల్లో ఉత్సాహం మరింత పెరుగుతుందని సమాచారం. బాలాజీ నాయక్ సతీమణి బానోతు మంగా గతంలో సర్పంచ్‌గా నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలు,అలాగే బాలాజీ నాయక్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. గూడూరు మండలం చక్రుతండా గ్రామంలో బొడ్రాయి,హనుమాన్, ముత్యాలమ్మ,దుర్గమ్మ దేవాలయాల నిర్మాణంలో బాలాజీ నాయక్ కీలక పాత్ర పోషించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, నిరుపేదలకు ఆర్థిక సహాయం, అవసరమైన వేళ అండగా నిలవడం వంటి చర్యలతో ప్రజల్లో ప్రత్యేక గౌరవాన్ని సంపాదించారు. ఒక ఉపాధ్యాయుడిగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన బాలాజీ నాయక్,ఇప్పుడు ఒక నాయకుడిగా జిల్లా భవిష్యత్తు కోసం ప్రజా పోరులోకి దిగేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం.



## మున్సిపల్ నామినేషన్ కేంద్రాల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్

**నర్సంపేట జనవరి 30 ( జనం సాక్షి) :** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల చివరి రోజైన నర్సంపేట మున్సిపల్ కౌన్సిల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లు, కౌంటర్ల నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి , వరంగల్ ఆర్డిఓ సుమ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# అగ్రవర్ణాలకు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

- బీసీల ఐక్యత కోసమే ఎన్నికల బరిలోకి దిగాం
- బిసిల హక్కుల సాధనే తమ లక్ష్యం
- వంగా శిరీష రవి యాదవ్..



**వరంగల్ ప్రతినిధి జనవరి 30 (జనం సాక్షి):** అగ్రవర్ణాల చేత అనగ దొక్కబడుతున్న బీసీ కులాలు ఐక్యంగా నిలిచి అధికార దాహంతో ఉన్న అగ్రవర్ణాలకు గుణపాఠం చెప్పి బీసీ రాజ్యాధికారం కోసం కృషి చేస్తున్న బీసీ రాజ్యాధికారాలు సమితి అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించి బీసీలకు పట్టం కట్టాలని నర్సంపేట పట్టణంలోని 17వ వార్డు నుండి పోటీ చేస్తున్న వంగ శిరీష రవి యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం బీసీ రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ సతీమణి వంగ శిరీష మున్సిపాలిటీ 17వ వార్డు నుండి రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా అధ్య క్షులు వంగ రవి మాట్లా డుతూ నర్సంపేట మున్సిపాలిటీలో 17వ వార్డు నుండి వంగ శిరీష రవి బీసీ గళాన్ని మున్సిపాలిటీలో వినిపించడానికి గొంతెత్తినట్లు విన్నవించారు. గెలుపోట ములు పక్కనపెట్టి జనరల్లో జనరల్ స్థానానికి రిజర్వ్ అయినటువంటి17వవార్డులో అగ్రవర్ణాల నాయకులు పోటికి రావడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వార్డులో ఉన్న సమస్యలను తెలుసుకొని అధికారులకు చెప్పడానికి మధ్యవర్తిగా ఉన్న వార్డ్ కౌన్సిలర్లు అవినీతికి పాల్పడుతుంటే బీసీలు ఎందుకు నోరు తెరవడం లేదని ఆయన అన్నారు. అవినీతి అక్రమాలను బీసీ నాయకత్వం పరిశీలిస్తుందని రాబోయే రోజుల్లో బీసీలదే రాజ్యాధికారం అని ఆయన విశ్వసించారు. నాయకుల ఆధిపత్యం అధికారుల అవినీతిని ప్రశ్నించడం కోసం తన పార్టీ నుండి 17వ వార్డులో మునిసిపల్ రణరంగంలోకి ప్రవేశించినట్లు వెల్లడించారు. 17వ వార్డు నుండి గెలుపొంది నర్సంపేట పట్టణంలోనే చరిత్ర సృష్టిస్తామని వారు వెల్లడించారు.. ఏ పార్టీతో సంబంధం లేకుండా బీసీ రాజ్యాధికారసమితి నుండి పోటీ చేస్తున్నామని ఇరువర్గాలకు సమన్వయం లేనప్పుడు మా పార్టీ అభ్యర్థి కీలకమవుతుందని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా 17వ వార్డులో ఉంటూ అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందని వివరించారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న బీసీ మేధావులు ఉద్యోగులు యువత ఆలోచించి తమ హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమిస్తున్న బీసీ నాయకులమైన తమకు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని శిరీష రవి యాదవ్ లు కోరారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

**శాయంపేట సిఐ రంజిత్ రావు**

**ఆత్మకూరు, జనవరి 30 (జనం సాక్షి):** జాతీయ రహదారిని ఆనుకొని గూడెప్పాడు క్రాస్ రోడ్ వద్ద ఎం ఎం మార్ట్ హోల్ సేల్ కిరాణం షాపులో నకిలీ వస్తువులు అమ్ముతున్నారని సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. శుక్రవారం ఆత్మకూరు మండలం గుడెప్పడు సెంటర్లో వద్ద గల ఎంఎం మార్ట్ షాపులో తనిఖీలు




చేయగా 40 కిలోల నకిలీ టీ పొడర్ ను స్వాధీనం చేసుకున్నామని ఫుడ్ సేఫ్టీ అధికారులు కృష్ణమూర్తి మౌనిక తెలిపారు. షాపు ఓనర్ పై కేసు నమోదు చేసినట్లు అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వస్తువులు కొనే ముందు వాటిని పరిశీలించి కొనుగోలు చేయాలని వారు సూచించారు. నకిలీ టీ పొడర్ ను ఎలా గుర్తించాలి , డెమో చేసి చూపించారు. ఎవరైనా నకిలీ వస్తువులు అమ్మితే వారిని ఎట్టి పరిస్థితిలో వదిలిపెట్టమని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఫుడ్ సేఫ్టీ అధికారులు కృష్ణమూర్తి మౌనికలు హెచ్చరించారు. ఎమ్ ఎమ్ మార్ట్ లో ఉమ్మరంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలలో శాయంపేట సిఐ రంజిత్ రావు, శాయంపేట ఎస్సై పరమేశ్వర్, దామెర ఎస్సై కొంక అశోక్ పాల్గొన్నారు.

# దర్శనానికి తండోపతండాలుగా..

ఏర్పాట్లు మరియు శుభ్రత విషయంలో తీసుకున్న జాగ్రత్తలు తమకు ఎంతో తృప్తినిచ్చాయని భక్తులు ముక్తకంఠంతో చాటుతున్నారు.

## తాడ్వాయి టూ మేడారం రోడ్డు బ్లాక్



**ములుగు,మేడారం,జనవరి30(జనం సాక్షి):** ములుగు నుంచి మేడారం జాతర వెళ్ళే బస్సులు పస్రా వయా తాడ్వాయి నుంచి మేడారం వెళ్ళాల్సి వుంటుంది. ఒకసారిగా భక్తుల తాకిడి పెరగడంతో దిగ్బంధం అయిపోయి వాహనాలు ఎటు వాహనాలు అటే నిలిచిపోయాయి. రోడ్డు మొత్తం వాహనాలతో నిండిపోవడం జరిగింది. పోలీసు అధికారులు ట్రాఫిక్ ను క్లియర్ చేయడానికి 3గంటలు పడుతుందా అని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సులు ఎటు పోలేని పరిస్థితి చిన్న పిల్లలతో బస్సులలో కూర్చోలేక ఇబ్బందులు పడ్డామని ప్రయాణికులు వాపోయారు.

## జన సంద్రంగా మారిన ఏపూరు గబ్బిలాల మడుగు మినీ మేడారం



**గూడూరు, జనవరి30(జనంసాక్షి):** గబ్బిలాల మడుగుఏపూరు మినీ మేడారం జాతరలో గద్దెలపైకి సమ్మక్క-సారక్క దేవతలు చేరిన తర్వాత,వేలాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుని,బెల్లం (బంగారం)కానుక సమర్పించి పాకాల వాగులో పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. గతంలో ఎన్నడు లేని విధంగా వేలాదిమంది భక్తులతో ఏపూరు గబ్బిలాల మడుగు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా జాతర ప్రధాన పూజారి కొట్టెం కృష్ణ జాతర కమిటీ అధ్యక్షులు అర్రేం వీరస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని ఏపూరు గబ్బిలాల మడుగు మినీ మేడారం జాతరలో గద్దెల పైకి చేరిన సమ్మక్క సారలమ్మ జాతరలో వేలాదిమంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. గబ్బిలాల మడుగులో వేలాదిమంది హాజరై వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవార్లకు నిలువెత్తు బెల్లం(బంగారం) కానుకగా సమర్పిస్తారు. పాకాల వాగులో స్నానం చేసి, సమ్మక్క సారలమ్మ చైతన్యాన్ని స్మరించుకుంటారు. శివసత్తులు నృత్యాలతో ఊగిపోయే శివసత్తులు డబ్బుల మోతలతో గబ్బిలాల మడుగు విని మేడారం ప్రాంగణం మారు మోగుతుంది. మొక్కుబడులు తమ కోరికలు తీర్చిన వనదేవతలకు కోళ్లు మేకలు బలి ఇచ్చి,పసుపు, కుంకుమ, బోనాలతో నైవేద్యం మన దేవతలకు సమర్పిస్తారు. గబ్బిలాల మడుగు మినీ మేడారం జాతరకు గూడూరు మండలం తో పాటు కేసముద్రం నెక్కొండ ఖానాపురం కొత్తగూడ గంగారం మహబూబాబాద్ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుండి కూడా భక్తులు రావడంతో గబ్బిలాల మడుగు జాతర జనసంద్రంగా మారింది. సమర్పించి,పాకాల వాగులో పవిత్ర స్నానాలు ఆచరిస్తారు.